# వీర్రాజు (1890-1945)

రచన: సచ్చిదానందశర్మ

క్రీ॥శ 1890 మార్చి 26 న తేదీన జన్మించాడు. ముద్దుబారికండలు తీరినముఖము, ఎఱ్ఱటికళ్లూ, బారెడుమీసాలు చూడటానికి నల్లరాయిలాగా ఉండేవాడు. అతని వైరులు ఎంత బలవంతులైనప్పటికీ అతన్నిచూచి ఇట్టే చెదిరిపోయేవారు. ధైర్యసాహసం మొండిపట్టుదల, వెఱ్ఱికోపం,ఆ కోపంలో కిందూ మీదూ తెలియకండా ప్రవర్తించటం ఉగ్గుపాలతోనే నేర్చుకున్నాడతను.

## పరిపాలనా విధానము

1911 జనవరి 24 న తండ్రి మరణంతో అతను సర్వాధికారంలోకి వచ్చాడు(స్మిత్ గారి ప్రకారం 1911 ఫిబ్రవరి 13 వ తేదీ) ఇతని హయాములో దండోపాయము నే ఎక్కువగా అనుసరిస్తూవచ్చాడు. యదునందన భట్టాచారి గారు దీన్నిగురించి ఇలా వ్రాశారు:—"తగవులతో జీవితాన్ని గడప తలుచుకున్న వాడు తగవులతోనే అంతమౌతాడని నిరూపించటానికి ఇతని జీవితమొక చక్కని ఉదాహరణ."

("విజయవీఱ్ఱాజు" పేజీ 249 పంక్తి 9]

## ఇరుగుపొరుగు వ్యవహారములు

ఇరుగుపొరుగు వ్యవహారాలన్నీ జాగ్రత్తగా పరిశీలించితే ఇతడు చాలా నిష్కర్షగా ప్రవర్తించాడని చెప్పక తప్పదు. మొదటనుంచీ కూడా ఇతనిలో ఒక దుర్గుణం ఉండేది. అది యితరులను ఎవళ్ళనీ మనసిచ్చి నమ్మకపోవటం.

## పక్కయింటి పేర్రాజుగారితో

అసలు వీర్రాజు, పేర్రాజు పినతండ్రి పెదతండ్రి బిడ్డలు. పూర్వం పేర్రాజుదీ గొప్ప ఆస్తే కాని దురదృష్టంవల్ల చాలాభాగం పోయింది పూర్వంనుంచీకూడా ఒక విధమైన గృహ వైరం రగులుతూ ఉండేది ఆ రెండు కాపురాలవాళ్లకీ ఈ తగూలు 1914 నాటికి పరిపక్వదశకు వచ్చాయి. పొలానఉన్న పేర్రాజుపురి తగలడటంతో వీళ్లపోట్లాటకూడా భగ్గుమంది ఒక్కసారి. ఇది జరిగిన నాలుగురోజులకే వీర్రాజు గడ్డివాము అంటుకుంది. అప్పటినుంచీ పేర్రాజు, వీర్రాజు ధాకకు ఆగలేక పొలాలన్నీ తెగనమ్ముకుని 1921 లో ఆ ఊరువిడిచి వెళ్లిపోయేదాకా ఈ వైరం సాగుతూనే ఉంది.

## ఇంటి వెనకవైపు లింగరాజుతో

పేర్రాజుతో ఇలా పోరు నడుస్తూ ఉండగానే వీర్రాజు 1920 లో మరొక కొత్తవైరం తెచ్చి పెట్టుకున్నాడు. ఇది తన యింటికి వెనకవైపునఉన్న లింగరాజుతో, దీనికి మూలం సరిహద్దు తగాదా. ఈ రెండిళ్లకీ మధ్య సరిహద్దుగాఉన్న గోడ లింగరాజుది. ఆ గోడ మదురు మీదనుంచి వానకురుస్తే వచ్చే చూరునీళ్లు వీర్రాజు స్థలంలో పడుతున్నాయట. రెండుమూడు సార్లు లింగరాజుతో చెప్పాడుకాని ఆయన ఏమీ శ్రద్ధవహించినట్లు కనిపించలా ఒకనాడు కొద్దిగా వర్షంగా ఉంది. ఆనాడు తెల్లవారిలేచి చూచేసరికి గోడ అంతా విరిగిపడి ఉంది. దీనికి కారణం వీర్రాజేనని లింగరాజుకి గట్టి నమ్మకం. యెందువల్లనంటే అంత గట్టిగోడ ఆమాత్రం వర్షానికే పడదని ఆయన ఊహ. దీనికితోడు ఆయన భార్య ఆనాటిరాత్రి అవతలకు వెళ్ళవలసి గోడదగ్గరకి వెళ్లేసరికి గోడ అవతల ఏవో గుసగుసలు వినపడ్డాయని చెప్పింది. లింగరాజు ఈ విషయాలన్నీ కడుపులో పెట్టుకుని సమయం కోసం కనిపెట్టుకు కూర్చున్నాడు.

## పక్కచేను గంగరాజుతో

ఆవూళ్లో పార్టీ కక్షలు ప్రబలంగా ఉన్నై. 1931 ఈ కక్షలు బలస్థితికి వచ్చినై. ఒంటరిగా కనిపిస్తే ఒకళ్ళని ఒకళ్లు తలలు బద్దలు కొట్టుకోటం ప్రారంభించారు. గంగరాజు వీఱ్ఱాజుకు ఎదురు పార్టీలో మనిషి. వీఱ్ఱాజులా బాగా ఉన్నవాడే. ఇద్దరి పొలాలూ ఒకదానిపక్క ఒకటి ఉన్నై. ఆయేడు కాలవకి నీళ్లు వదిలారు.

ఈ రెండు పార్టీలకీ అవసరమైన యుద్ధం పొలాలకి నీళ్లుపెట్టుకోటం దగ్గరనుంచీ ప్రారంభమైనై. గంగరాజు చేను తడవాలంటే వీర్రాజు పొలంలోనుంచి దారి ఇవ్వాలి. వీర్రాజు అందుకు ససేమిరా అని మొరాయించాడు. ఈ పార్టీ యోధులు, ఆ పార్టీయోధులు పొలందగ్గిర చేరారు. మాటామాటా కలిసింది. ఒక పెద్ద రణరంగం ఏర్పడింది. ఇటువైపు ఒకపదిమందికి, అటువైపు ఒక పదిమందికీ తలలు పగిలినై. యథావిధిగా పోలీసులు ప్రత్యక్షమయ్యారు. వీళ్లందరికీ వేటపోతులు, కోళ్లు, తాగుడువగైరాలకీ ఇంకా ఇతర ఖర్చులకీ చెరొక అయిదు వందలూ వదిలాయి. చివరికి వూళ్ళో తలగల పెద్దల నందరినీచేర్చి "బైండోవరుకేసు" పెట్టేసరికి ఊరు కొంచెం సర్దు మణిగింది.

వియ్యకునిపై యుద్ధం


1938 లో వీర్రాజు కుమారుడు కామరాజు వివాహం జరిగింది. కట్నాల సమయం లో గొప్పకోసం రేడియోకొని ఇస్తానని కేక వేయించాడు వియ్యంకుడు. ఇది గౌరవం కోసం వేయించిన ఉట్టి కేకమాత్రమే కాని వీర్రాజు దాన్ని నిజంగానే తీసుకున్నాడు.

పెళ్ళి అయిపోయింది. ఒక సంవత్సరం గడిచింది. వియ్యంకుడు రేడియో కొనిచ్చే సూచనలేమీ కనిపించలా. ఆ వియ్యంకుడైనా సామాన్యుడు కాదు. ఆయనొక పెద్ద లిటిగేషన్ పంతులు! వీర్రాజు ఇలా కాదని 1939 సెప్టెంబరులో వియ్యంకుడిపైన యుద్ధం ప్రకటించాడు. దాన్నిగురించి బి. టి. షాగారు ఇలా వ్రాశారు:- "వీర్రాజు అత్యంత శ్రద్ధ వహించి చేసిన యుద్ధం ఇదేనని చెప్పక తప్పదు." మొదటి యుద్ధం రేడియో కొనిపెడితేనేకాని కార్యం చేసుకోనని కుమారుడిచేత ప్రకటింప చేయటంద్వారా ఆరంభమైంది.

వీర్రాజు వీరోచిత మరణం.

1940, 41 సంవత్సరాలలో యుద్ధం ఉమ్మరంగా సాగింది. ఈ యింటిమీది కాకి ఆయింటిమీద వాలలా. కాని 1941 వ సంవత్సరం


పొడుగుగా పెరుగుటకు



16 రోజులలో 1 మొదలు 4 అం॥ల వరకు ఎక్కువ పెరగవచ్చును. గ్యారంటీ ఇవ్వబడును. మీరు పొట్టిగా వున్నారంటే, మీశరీరంలో 200 పెరుగుడు గ్రంధులు పనిచేయడంలేదని తత్పర్యము. టాల్సుపైన్ శాస్త్రీయ ప్రక్రియ. ఈ గ్రంధులను క్రమపరిచి 16 రోజులలో మీ యెత్తును పొడిగించును.

టాల్సుపైన్ బిళ్ళలు ఇంగ్లండులో ఒక గొప్ప లేబరేటరీలో తయారుచేయబడినవి. ఆ విధానము వైద్యులందరు తెలిసికోవచ్చును. రోజుకు 2 బిళ్ళలు వంతువ 16 రోజులు తీసికొనుడు. అంగుళాలు అంగుళాలుగా మీయెత్తు హెచ్చుతున్నట్లు గమనింపగలరు. అనేక మంది యీ గ్రంధుల ఆహారమువల్ల యేర్పడిన ఫలితములకు ఆశ్చర్యపడ్డారు.

టాల్సుపైన్ గ్రంధుల ఆహారపు ప్రతి
ప్యాకెటుతో గ్యారంటీ పంపబడును.
ఇతర అనుకరణాలు తీసికోవద్దు. టాల్స్పైన్
Talspine పేరు చూచి తీసికొనుడు.

ఖరీదు ప్యాకెటు రు. 5-8.పోస్టేజి.ప్యాకింగు రు. 1/- రోజూ ఎక్కువ ఆర్డర్లతోపాటు అయాచితమైన అనేక యోగ్యతాపత్రాలు వస్తున్నవి.

MADE IN ENGLAND
TALSPINE
GLAND FOOD TABLETS
423 NAS

డిస్ట్రిబ్యూటర్లు:
ది బ్రిటిష్ ట్రేడింగ్ కంపెనీ,
20. క్యాండిహౌస్. మియర్ లెదర్‌రోడ్. టాజ్. ఎదుట.
Dept. (A-M.) బొంబాయి.

చివరి రోజుల్లో హఠాత్తుగా తండ్రికి తెలీకుండా కామరాజు అత్తవారింటికి వెళ్ళి కార్యం చేసుకురావటంతో యుద్ధ స్వరూపం పూర్తిగా మారిపోయింది. ఈ అద్భుత పరిణామానికి కారణం ఒక పరమరహస్యం. లింగరాజు వీర్రాజుపైన పగ తీర్చుకోవటానికి సమయం దొరికితే చాలునని కాసుకు కూర్చున్నాడని పైన చెప్పాను. ఈ వియ్యంకుళ్ళ తగూలు ఒక చక్కని సమయంగా గ్రహించాడు. పైగా వీర్రాజు వియ్యంకుడు లిటిగేషన్ పంతులుకీ ఈయనకీ పరమస్నేహం. అందువల్ల లింగరాజు కామరాజును ఒంటరిగా పిలిచి "ఈ రభస అంతా చూసి నలుగురూ నవ్వుతున్నారు. బంగారంలాంటి పెళ్లాన్ని తెచ్చి ఇంట్లో పెట్టుకుని సుఖంగా ఉండక ఇదేమిటి" అని నూరిపొయ్యటం మొదలు పెట్టాడు. నిత్యం భార్యకోసం మురిసిపోతూ తండ్రి ప్రోద్బలంవల్ల కార్యం చేసుకోనని భీష్మించిన కామరాజు ఒక శుభముహూర్తాన ఇంట్లోనుంచి ఉడాయించి కార్యం కానిచ్చుకున్నాడు.

వీర్రాజుకు ఈ విషయం తెలిసేసరికి తల కొట్టుకున్నట్లయింది. ఒక్కసారి ఎగిరి గంతులు వేశాడు. కామరాజు నా కొడుకే కాదన్నాడు. వాణ్ణి గుమ్మంలో అడుగు పెట్టనీయనన్నాడు. కాని లిటగేషన్ పంతులు వియ్యంకుడు కామరాజును చేతచిక్కించుకున్నాడు కనక ఏమైనా చేస్తాడేమోనని అదటుగానే ఉంది గుండెల్లో. ఏమైనా అంతమాత్రానికే వణికిపోయే ఘటం కాదు వీర్రాజు కాని అతనికి కొన్ని రోజుల నుంచీ ఉన్న గుండె దడ ఎక్కువ కావనటం మొదలుపెట్టింది. ఈ దుఃఖ సంఘటనలతో అది మరీ ఎక్కువయింది. ఏమైనా తన గొంతుకలో ప్రాణం గుటగుటమనే చివరి ఘడియ దాకా కొడుకు కామరాజును గుమ్మంలో అడుగు పెట్టనివ్వలేదు. భాగం పంచిపెట్టమని అల్లుణ్ణి వెంటపెట్టుకుని వియ్యంకుడు వ్యమను చేత్తో పుచ్చుకురావటం వీర్రాజు వీరస్వర్గం అలంకరించటం రెండూ ఒక్కసారి జరిగాయి 1945 మేనెలలో.

# భావిగ్రామ పునర్నిర్మాణం

భావిగ్రామ పునర్నిమాణాన్ని గురించి ఇటీవల జరిగిన ప్రయత్నాలు అసంతృప్తికరంగా ఉన్నాయికాని, బొంబాయికి 38 మైళ్ళ దూరంలోని వీరార్ లో జరిగిన అస్సోసియేటెడ్ సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారితరఫున జరిగిన కృషి ప్రశంసనీయం.

వీరార్ ఊరికిసమీపంనుంచీ, ఇనుపపట్టాలున్నబళ్లు ఎంతో సులువుగాను వేగంగాను ప్రయాణం చెయ్యడానికి ఎంతో సాహాయికారిగా ఉన్న కాంక్రీట్ దారులువేశారు. రహదారిని బాగుచెయ్యడానికి ఖర్చు అతి తక్కువ; పశువులకు సుఖము.

ఇంకొంచెం ముందుగా శుభ్రంగా ఉన్న ఒక 'మోడల్' కుటీరం — కాంక్రీటుతో తయారు చెయ్యబడినది కనిపిస్తుంది. ఆ ఇల్లంతా కాంక్రీట్ మయమే. విశాలదృక్పథాన్ని ఏర్పరచుకొని యుద్ధంలోంచి తిరిగివచ్చే సిపాయిలకు హాయినీ, గాలివానలు అగ్నిప్రమాదలు, ఎలుకల హడావిడుల నుంచి సురక్షితంగా ఉండడానికీ, ఇటువంటి ఇండ్లు ఆదర్శప్రాయం.

ఈ ఇంటికి ఎదురుగా ఒక మోడల్ మార్కెట్ నిర్మింపబడింది. సిమ్మెంట్ స్తంభాలు, గచ్చు చేయబడ్డ నేల ఆకర్షణీయంగాను ఆరోగ్యకరంగాను ఉంటాయి.

ఆ ఇంటిప్రక్క కాంక్రీటు నుయ్యి, కొన్ని పంపులుకనిపిస్తాయి. పైనీరులోనికిదిగేఅవకాశం లేక పోవడంవల్ల, ఇందులోని నీరు సర్వకాల సర్వావస్థలయందు ఎంతో ఆరోగ్యకరంగాను రుచిగాను ఉంటాయి.

నూతికి కొంచెందూరంలో రెండడుగుల వెడల్పుగల కాంక్రీట్ రోడ్డు కనిపిస్తుంది. యుద్ధానంతరపురోజుల్లో పొరుగూరికయీ చవక, మన్నిక ఉన్నయీ బాటలమీదే, [illegible] ప్రయాణాలు జరుగుతాయని ఆశించవలసి ఉంటుంది. వీటిమీద నడవడానికిప్రత్యేకమైన ఒంటిచక్రపువం టెద్దుబళ్లు కూడానిర్మింపబడ్డాయి.

సిమ్మెంట్ కాంక్రెటులోను ఇష్టంవచ్చినట్లు ఉపయోగపరచుకొనే అవకాశాలు వేనకువేలు; ఖర్చు అతిస్వల్పం; మన్నిక ఎంతేనా ఉంది. భావిపునర్నిర్మాణములో దీనికి[illegible]గ్రతాంబూలం వస్తుందని ఆశించవలసి ఉంటుంది.